


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం డిసెంబర్ 12 2025 | సంపుటి : 2 | సంచిక : 68 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## కాంగ్రెస్ అగ్రనేతలతో
# సీఎం రేవంత్ భేటీ

♦ ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ ♦ మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

న్యూఢిల్లీ,డిసెంబర్11 :

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## ప్రజాసేవకు అంకితమైన
# నేత ప్రణబ్ ముఖర్జీ



– జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్11 :

భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

హైదరాబాద్:
రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తనపై మంత్రి సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువునష్టం కేసు వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.

## తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్




ఢిల్లీ: తెలంగాణ బీజేపీ ఎంపీలు మరింత యాక్టివ్‌గా ఉండాలంటూ వారికి ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలన్నారు. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం మిస్సయింది. అది నాకు చాలా ఆవేదన కలిగించిందంటూ ఎంపీలతో మోదీ అన్నారు.


2లో

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

♦ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్,డిసెంబర్11 :
తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.



## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

- రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు
- 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి,డిసెంబర్11 :
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది.

2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

-సిట్
ఎదుట లొంగిపోవాలని
సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,డిసెంబర్11 :
ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది.

2లో..

# ఇండిగో బంపర్ ఆఫర్

## ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

న్యూఢిల్లీ,డిసెంబర్11 :
కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది.







## 17 నుండి 21 వరకు
# రాష్ట్రపతి పర్యటన

- శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,డిసెంబర్11 :
శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.




## ఐబొమ్మ కేసు.. ఇమ్మడి రవికి బిగ్ షాక్

హైదరాబాద్:
సినీ పైరసీ కేసులో ప్రధాన నిందితుడు ఇమ్మడి రవికి బిగ్ షాక్ తగిలింది. బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు గురువారం తిరస్కరించింది. పోలీస్ కస్టడీ కారణంగా రవి బెయిల్ పిటిషన్ విచారణ ఆలస్యమవుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ఈలోపు..
మూడో దఫా కస్టడీ విషయంలో సైబర్ క్రైమ్ పోలీసులు మరోసారి అప్పీల్‌కు వెళ్లడంతో ఆ విచారణ మరింత ఆలస్యం కావొచ్చని రవి ఆందోళన చెందాడు. అయితే.. ఆ అప్పీల్‌ను విచారిస్తూనే ఇటు రవి బెయిల్ పిటిషన్‌నూ కోర్టు పరిశీలించింది.




## అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల పేరిట 'సైబర్' వల.. జాగ్రత్త!



## జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ లో అగ్నిప్రమాదం

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఈరాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

మొదటిపేజీ తరువాయి

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను

ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

## ఇండిగో బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి

వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ఓతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్లు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

## ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

### - రెండోరోజున పెద్దఎత్తున తరలిరాక

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్ట్స్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

## హెచ్-1 వీసా ఇంటర్వ్యూల వాయిదాతో గందరగోళం

### - ఇండియాకు వెళ్లొద్దని లాయర్ల సూచన

భారత్‌లో డిసెంబర్‌లో జరగాల్సిన వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాదికి అమెరికా వాయిదా వేసిన క్రమంలో ఎవ్వరు కూడా ఇప్పుడు ఇండియాకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఇంటర్వ్యూలు ఉండొచ్చంటూ ఇటీవల అకస్మాత్తుగా లబ్దిదారులకు సందేశాలు పంపించింది. దీంతో, ఒక్కసారిగా కలకలం రేగింది. లబ్దిదారుల సోషల్ మీడియా అకౌంట్స్ పరిశీలన నిబంధనలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. దీంతో, అమెరికాలోని హెచ్-1బీ వీసాదారులకు అక్కడి ఇమిగ్రేషన్ లాయర్లు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వెళ్లడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు హెచ్-1బీ వీసా కాలపరిమితి ఇంకా ముగియని వారు మాత్రమే తమ సొంత దేశాలకు వెళ్లి రావొచ్చని ఇమిగ్రేషన్ లాయర్స్ చెబుతున్నారు. హెచ్-1బీ వీసాదారులు తిరిగి అమెరికా వెళ్లాలంటే తమ సొంత దేశాల్లోని యూఎస్ కాన్సులార్ కార్యాలయాల ఆమోదముద్ర తప్పనిసరి. కాబట్టి ఇంటర్వ్యూలు వాయిదా పడిన ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్-1బీ హోల్డర్స్ తమ సొంత దేశాల్లోనే ఉండిపోవాల్సి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. చివరకు అమెరికా జాబ్‌లో పోగొట్టుకునే అవకాశం ఉందని కూడా అన్నారు.

## జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ మంటల్లో మూడు కార్లు, ఒక ఆటో దగ్ధమయ్యాయి. వీటితో పాటు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిప్రమాదం ధాటికి మంటలు ఎగసి పడ్డాయి. స్థానికులు ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మరోవైపు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులను సంఘటనా స్థలం నుంచి దూరంగా పంపించివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గంజాయి మత్తులో ఓ వ్యక్తి చెత్తకు నిప్పు అంటించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని ఇళ్ల వారు ఈ గ్రౌండ్‌లో కార్లు పార్కింగ్ చేస్తుంటారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? దురుద్దేశంతో చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. ఘటనా స్థలాన్ని ఎస్ఆర్ నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు, బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేందర్ పరిశీలించారు.

## ఐబొమ్మ కేసు.. ఇమ్మడి రవికి బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

చివరకు కేసుల తీవ్రత దృష్ట్యా రవి బెయిల్‌కు అనర్హుడని తేల్చేసింది. అదే సమయంలో.. కస్టడీపై రివిజన్ విచారణ చేపట్టిన కోర్టు రేపు తీర్పు వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ వైజాగ్‌వాసి అయిన ఇమ్మడి రవి.. ఐబొమ్మ, బప్పం అనే వెబ్‌సైట్లతో సినీ పైరసీకి పాల్పడ్డాడు. ఇటు పైరసీతో పాటు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసి కోట్లకు పడగలెత్తాడు. ఇందుకు కరేబియన్ దీవులను ఎంచుకుని అక్కడి నుంచి సర్వర్లు, థర్డ్ పార్టీ ద్వారా వ్యవహారం నడిపించాడు. మూడు విడతలుగా 8 రోజులపాటు జరిపిన విచారణలో రవి నుంచి పోలీసులు కీలక సమాచారాన్నే రాబట్టారు.

సినిమాను బొమ్మగా పిలుస్తారు కాబట్టే ఐబొమ్మ అని పేరు పెట్టానని.. బలపం కాస్త బప్పం అయ్యిందని.. ఇలా ఆసక్తికర సంగతులను వెల్లడించాడు. అలాగే.. స్క్రీన్ రికార్డింగ్ ద్వారా ఓటీటీ కంటెంట్‌ను సైతం పైరసీ చేయగలిగానని తెలిపాడు. కస్టడీ విచారణలో సైబర్ పోలీసులకే రవి అత్యాధునిక టెక్నాలజీ పాఠాలను నేర్పించడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది. అయితే కీలకమైన ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో రవి నుంచి సమాచారం రాబట్టాల్సి ఉంది. అందుకే పోలీసులు కస్టడీని ఎక్కువ రోజుల కోరుతున్నారు. సీసీఎస్ పోలీసుల కస్టడీ అప్పీల్ గనుక రిజెక్ట్ అయితే మూడు కేసులకుగానూ(ఒక కేసులో కస్టడీని కోర్టు కొట్టేసింది) మూడు రోజులపాటే రవిని పోలీసుల విచారించాల్సి ఉంటుంది.

## తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది. 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు? అంటూ ప్రధాని మోదీ ప్రశ్నలు గుప్పించారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీ బలపడేలా దూకుడుగా పని చేయాలని సూచించారు.

ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి. నిత్యం ప్రజలతో నిరంతర సంబంధాలు ఉండాలంటూ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఎంపీలకు ప్రధాని మోదీ హితబోధ చేశారు.

కాగా, ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ విందు ఏర్పాటు చేశారు. ప్రధాని అధికారిక నివాసంలో విందు కార్యక్రమం జరగనుంది. విందు ఏర్పాట్లను కేంద్ర మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఎంపీలను సమన్వయం చేసే బాధ్యతలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకి అప్పగించారు.విందు కార్యక్రమంలో 54 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక కేంద్రమంత్రి కూర్చునే ఏర్పాట్లు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని.. ఎన్డీఏ భాగస్వామి పక్షాల మధ్య మరింత సమన్వయం, ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై మోదీ మాట్లాడనున్నారు.

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

మొదటిపేజీ తరువాయి

తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్‌ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్త ఘాటుగా స్పందించారు.దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడతానంటూ కవిత స్పష్టం చేశారు.

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి

పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అర. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల పేరిట 'సైబర్' వల.. జాగ్రత్త!

మొదటిపేజీ తరువాయి

బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద ఎవరూ క్లెయిమ్ చేయకుండా పేరుకుపోయిన డిపాజిట్లపై సైబర్ క్రిమినల్స్ కన్నుపడింది. ఈ డిపాజిట్ల కోసం ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్‌ని సైబర్ కేటుగాళ్లు ఆసరా చేసుకొంటున్నారు. డబ్బులు ఇప్పిస్తామంటూ నకిలీ లింకులు పంపి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. అన్‌క్లెయిమ్‌డ్ డిపాజిట్లకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్ https://udgam.rbi.org.in మాత్రమే వాడాలని సూచించారు. ఆర్‌బీఐ/బ్యాంకుల పేరుతో వచ్చే సందేశాల్లోని లింకులను నమ్మొద్దని కోరారు. ఆర్‌బీఐ ఎప్పుడూ ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను అడగదన్న ఆయన.. వాటిని ఎవరితోనూ షేర్ చేయొద్దని కోరారు. ఏదైనా అనుమానం వస్తే నేరుగా బ్యాంకు శాఖను సంప్రదించాలని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయడం లేదా http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# దిష్టితో చెట్లు మాడిపోతాయా?

**– హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి-హైదరాబాద్:**
నేడు శాస్త్ర సాంకేతికతలతో ప్రపంచం దూసుకుపోతుందని మరోవైపు మూఢనమ్మకాలు మనల్ని అధః పాతాళానికి నెడుతున్నాయని హ్యూమన్ రైట్స్ పౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ఏ..ఎస్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, వీటిని చదువురాని అమాయక ప్రజలే నమ్ముతారనే ఆలోచన సమాజంలో ఉంది కానీ విద్యావంతులు పాలకులు సైతం నమ్ముతున్న తీరు ఆశ్చర్యాన్ని గురి చేస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత కొన్ని నెలలుగా కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ వాళ్ళ దిష్టి కారణమని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం విస్మయం కలిగిస్తుంది అన్నారు. సముద్రపు నీరు వెనక్కి రావడం మురుగు కాలువ నీటిలో లవణాల శాతం పెరగడం వంటివి అసలు కారణాలన్నీ వేదికలు చెబుతుండగా దిష్టి గురించి మాట్లాడడం పాలకుల అజ్ఞానానికి నిదర్శనం ఇలాంటి మాటలు ప్రాంతీయ విద్వేషాలు కూడా రగిలిస్తాయని అన్నారు.

**ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో మంత్రగాళ్ళ**



**మోసాలు**

ఇప్పటికే అనేక గ్రామీణ ప్రాంతాలలోమంత్రగాళ్ల పేరుతో జనం మోసపోతున్నారని బాణామతి చేతబడులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, క్షుద్ర పూజలు వంటి సంఘటన నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉన్నాయని తల్లి కడుపులో నుంచి పుట్టబోయే బిడ్డ ముహూర్తాలు చూసి కనే రోజులు వచ్చాయని, మనిషి మరణానికి సైతం మంచి చెడు చూస్తున్నారని ప్రజల్లో అందవిశ్వాసాలు సమాజంలో ఏ స్థాయిలో ఉన్నాయో దీనిబట్టి అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభం సందర్భంగా గర్భిణీలు వితంతువులు, కొబ్బరికాయలు కొట్టడానికి వెనుకాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారని, ఇంత సైన్స్ అభివృద్ధి చెందినప్పటికీ ప్రజలు శాస్త్రీయ జీవన విధానాన్ని అలవర్చుకోకపోవడం విచారకరం దిగ్భ్రాంతి చెందే అంశం అన్నారు.

ఇప్పటికే కొన్ని గ్రామాలలో వ్యాధులు తగ్గించుకోవడానికి గంతు బలులు నరబలులు జరిగే వార్తలు వినబడుతున్నాయని మరోవైపు మంత్రాల నేపథ్యంతో దాడులు హత్యలు పెరుగుతున్నాయని మానసిక బలహీనత వలన విచక్షణ కూలిపోయి అతీంద్రియ శక్తులను నమ్మడం వల్లనే సమాజంలో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ప్రజలలో రోజురోజుకు శాస్త్రీయ వైఖరి ప్రశ్నించే తత్వం లోపించడమే ఈ గుడ్డి నమ్మకాలకు కారణమని ఇదే కాకుండా పాలకుల్లో కూడా శాస్త్రీయ వైఖరి లోపించడం దీనికి ప్రధాన కారణమని చెప్పవచ్చు అన్నారు. మితిమీరిన మత విశ్వాసాలు అశాస్త్రీయ బోధనలు ప్రభుత్వం విధానాలు, ప్రజలని మరింత మూఢత్వంగా ప్రేరేపిస్తున్నాయని దేశంలో సైన్స్ ఆవిష్కరణలు కన్నా సూడో సైన్సు కు ఆదరణ పెరుగుతుందని సమాజ అభివృద్ధికి మూలం విజ్ఞాన శాస్త్రవే కావున విద్యాసంస్థల్లో శాస్త్రీయ ప్రగతిశీల అభ్యాసనం జరగాలని ప్రభుత్వాలు హేతుబద్ధ శాస్త్రీయ ఆలోచన విధానాలు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

# శామీర్ పేట్ బిసి గురుకులంలో విద్యార్థుల ఆవేదన..పోలీసులకు ఫిర్యాదు

**– పాఠశాలను తనిఖీ చేసిన బీసీ సంక్షేమ శాఖ అధికారి**






**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హాస్టల్‌లో సరైన వసతులు లేవని పోలీసులను ఆశ్రయించారు. హాస్టల్‌లో ఆహారం సరిగా లేదని, భవనం పైకప్పు పెచ్చులూడుతోందని, సిబ్బంది దుర్భాషలాడుతున్నారని విద్యార్థులు శామీర్‌పేట్ సీఐ సుదీర్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు.

**– విద్యార్థుల ఆందోళనతో కదలిన అధికారులు**

మేడ్చల్ జిల్లా శామీర్ పేటలోని బీసీ గురుకుల పాఠశాల హాస్టల్ ను బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి బీసీ ఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని, భవనం శిథిలావస్థలో ఉందని పోలీసులకు ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఈ తనిఖీ జరిగింది. అయితే, భోజనంలో పురుగులు లేవని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని ఝాన్సీ రాణి తెలిపారు.?

# వెల్దుర్తి మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారాలలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటసునీత లక్ష్మారెడ్డి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 11**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని మానేపల్లి అందుగులపల్లి మహమ్మద్ నగర్ తండా ధర్మారం కుకునూరు ఉప్పు లింగాపూర్ వెల్దుర్తి శేరీలగ్రామాలలో స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్లను గెలిపించుకోవాలని ఆమె తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడవసారి జరుగుతున్నటువంటి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీ.ఆర్.ఎస్ నాయకుల బాధ్యతని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఎంతో



అభివృద్ధి చేసిందని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏమి చెందలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎంతో అభివృద్ధి చేస్తాము అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యాన్ని కల్పించిందని ఎటువంటి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేని ప్రభుత్వానికి తగిన గుణపాఠం స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలోన తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె తెలియజేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన ఉన్నన్ని రోజులు ఏ ఒక్క రైతు కైనా రైతులు పండించుకున్నటువంటి పంటకు రైతు రుణ పెట్టుబడి కోసం సరియైన సమయాలలో రైతుబంధు వేసినటువంటి ఘనత గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి దక్కిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడిచిన రెండు పర్వాల్ల రైతులకు రైతు భరోసా అని పేరుతో రైతుల బ్యాంకు ఖాతాలో వేసిన అసంఘటిత పర్వాన్ని ఎదురుచూసిన తెలంగాణ రైతులు ప్రస్తుతం ఎన్నికల పర్వంతో మబ్బే పెట్టి ఇప్పటికీ కూడా రైతుల ఖాతాలో రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె తెలియజేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మూడు విడుదలుగా సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎన్నికల తర్వాతనైనా రైతు భరోసా రైతుల ఖాతాలో పాడేనా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఎలా ఉందో ఆలోచించుకొని స్థానిక సంస్థ ఎన్నికలలో నిలబడినటువంటి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని విధంగా అందరం ఉండాలని బి ఆర్ ఎస్ నాయకులకు తెలియజేస్తున్నానని ఆమె తెలియజేశారు

# పోలీసుల పేరు చెప్పి డబ్బులు కాజేసిన కేటుగాళ్లు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా నటిస్తూ, బోగారం పెట్రోల్ బంక్ మేనేజర్ హనుమంతును సైబర్ మోసగాడు ఆన్లైన్ లో డబ్బులు అడిగాడు. వాట్సప్ ప్రొఫైల్, ట్రూకాలర్ లో సీఐ గా కనిపించడంతో, మోసగాడు పంపిన స్కానర్ కు హనుమంతు 20,000 రూపాయలు పంపాడు. నిన్న సాయంత్రం వరకు జరిగిన ఈ మోసాన్ని గ్రహించిన మేనేజర్, తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని తెలుసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

# జిల్లాలో ప్రశాంతంగా మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు గురువారం జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు.
జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల జీవన్ నియామకం.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11**
తెలంగాణ ఎన్జీవోల సంఘానికి అనుబంధంగా ఉన్న సర్వే అండ్ ల్యాండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం, రాష్ట్ర కార్యదర్శిగా అకుల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడ%శీ% తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి సత్యనారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శులు పోరండ్ల రాకేష్ , కల్వకుంట్ల జగదీష్ కుమార్ ని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూపరిమాణం, భూ పత్రాల సంరక్షణ, భూసంబంధిత ప్రజా సేవలు, రెవెన్యూ పునర్విభజన వంటి కీలక రంగాలలో ప్రభుత్వానికి బలం చేకూర్చే అతిముఖ్యమైన విభాగాలలో ఒకటిగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులతో ప్రజలకు నాణ్యమైన సేవలు



అందిస్తోందని ఈ విభాగం ఉద్యోగుల ఐక్యత, సమస్యల పరిష్కారం, సంక్షేమం, సేవల ప్రమాణాల పెంపు వంటి అంశాలలో సంఘం నిరంతరం కృషి చేస్తోందని సంఘం అభివృద్ధి, ఉద్యోగుల హక్కులు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు ఎన్నికైన ఈ కొత్త నాయకత్వం బలంగా పని చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల ప్రక్రియ చక్కగా పూర్తికావడానికి సహకారాన్ని అందించిన రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ , కార్యదర్శి ముజీబ్ కి తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా పక్షాన , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్ ,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ,4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం నాయకులు జీవన్ రెడ్డి, బరిగేల శ్రీనివాస్ ,మాడిశెట్టి ఫణి సంతోష్ కుమార్ , కుర్ర మధు ,సంపత్, కరుణాకర్ ,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# భారత సైన్యంలో సెలెక్ట్ అయిన ద్రోణాచార్య విద్యార్థులు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11**
ఇంటర్మీడియట్ విద్య అభ్యసిస్తూనే భారత సైన్యంలో ఉద్యోగాన్ని సాధించడంలో విశేష కృషి చేస్తున్న విద్యాసంస్థ ద్రోణాచార్య విద్యసంస్థ అని ఎస్విజేసి, ద్రోణాచార్య విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి మహీపాల్ రెడ్డి అన్నారు. ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు భారత సైన్యంలో సెలెక్ట్ ఐన సందర్భంగా వారిని కళాశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.కళాశాలకు చేరుకున్న సైనికులకు విద్యార్థుల కరతలాధ్వనుల మధ్య స్వాగతం పలికారు.సైనికులకు వీర తిలకం దిద్ది శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా భారత సైన్యంలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు వారు పడిన కష్టాన్ని వారు చేసిన కృషిని తెలియజేశారు. గొప్ప ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్విజేసి, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యా సంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే, దేశ




సైన్యంలో సుమారు 38 మంది సెలెక్ట్ అయ్యారని చెప్పుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ లో అత్యున్నతమైన శిక్షణను అందించడానికి నైపుణ్యం గల కోచ్ లు ఉన్నారని, అదేవిధంగా అత్యున్నతమైన ప్రమాణాలు కలిగినటువంటి విశాలమైన మైదానం కలదని అన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన కోచ్ లకు , సెలెక్ట్ కాబడిన యువకుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భారత సైన్యంలో శిక్షణను పూర్తిచేసుకుని ,పలు ప్రాంతాల్లో విధులను కొనసాగిస్తున్న అభ్యర్థులు మాట్లాడుతూ ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే సైన్యంలో ఉద్యోగం సాధించామని, ఇక్కడ అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణను అందిస్తారని, శిక్షణ తీసుకోవడంతో పాటు ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యానికి తగ్గట్టు చాలా కష్టపడితేనే ఉద్యోగం సాధించగలమని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా స్థాయిలోనే ఉద్యోగాన్ని సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. కళాశాల యజమాన్యానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతులను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ వి జె సి, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రామ్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి , వర ప్రసాద్, కళాశాల అధ్యాపకులు , కోచ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆయన కండ్లు.. ఇద్దరికి వెలుగులు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 11:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కళ్యాణ్ నగర్ కు చెందిన గుల్బం సత్యనారాయణ(67) అనే వృద్ధుడు గత నెల 30న మృతి చెందగా, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సంబర్భాన్ని పురస్కరించుకొని, గురువారం నేత్రదాత సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడి శ్రీధర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు నేత్రదాన అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేత్రదానంపై అపోహలు, అనుమానాలు విడనాడి మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో విలువైన మనర్నించిన వ్యక్తి నేత్రాలను నిప్పుకో, మట్టికో అర్పించడంకంటే... ఆ నేత్రాలను దానం చేస్తే, చీకట్లో మగ్గుతున్న ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుమారులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పలు ప్రముఖ ప్రొడక్ట్ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం

■ ఓటమిని భరించ లేక మహిళ అభ్యర్థి లక్ష్మి ఆత్మహత్యకు ప్రయత్నం.



**కరపత్రం ప్రతినిధి (వికారాబాద్ డిసెంబర్ – 11)**
సర్పంచుల మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ .
గురు వారము సమావేశం హాలు నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రెండవ విడత ఎన్నికలకు సంబంధించి మూడవ ర్యాండమైజేషన్ ద్వార పోలింగ్ సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష సమక్షంలో నిర్వహించారు.
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. రెండవ విడత 7 మండలాలకు సంబందించి 175 గ్రామా పంచాయతీలకు గాను 16 గ్రామా పంచాయతీలు ఏకగ్రీవం కాగ , మిగతా 159 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించబడతాయని,, వార్డ్స్ 1520 లకు గాను 122 వర్డ్స్ ఏకగ్రీవం అయ్యాయని, 1398 వార్డ్స్ కు ఎన్నికలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు1701 , ఓ.పీ.ఓ 2127 , టూ మెంబర్ టీం 1072, త్రి మెంబర్ టీం 298, ఫోర్ మెంబర్ టీం 28 లను మొత్తం 1398 సిబ్బంది ని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.
ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సుధీర్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మొదటి విడత ప్రశాంతగా ముగిశాయని, రెండవ విడతలో కూడ అన్నిజాగ్రతల్తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

## ఓటమిని తట్టుకోలేక సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యాయత్నం...

కొండగల్ మండలం ఖాజాహైమద్‌పల్లిలో ఎన్నికల ఫలితాల్లో ఓటమిని తట్టుకోలేక లక్ష్మి అనే సర్పంచ్ అభ్యర్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీస్ పీకేట్ ఏర్పాటు చేశారు.

# 27 వ త్యాగరాజ ఆరాధోనోత్సవ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ






– 2 నుండి 9 వరకు వైభవోపేతంగా త్యాగరాజు ఆరాధనోత్సవాలు

**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా, (అనపర్తి):**
అనపర్తి శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27 వ త్యాగరాజ ఆరాధోనోత్సవ సాంస్కృతిక సమ్మేళన కరపత్రం సమితి అధ్యక్షులు తమలంపూడి ఆదిరెడ్డి ఆవిష్కరించారు.వచ్చే జనవరి 2 నుండి 9 వరకు అత్యంత వైభవంగా అనపర్తి టిటిడి కళ్యాణ మండపం లో నిర్వహించనున్నట్టు సమితి ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి రెడ్డి (మురళి) చెప్పారు. జనవరి 2 న సాయంత్రం 6 గంటల కు గాన సరస్వతి విదుషి వి ఎల్ సరస్వతి విశ్వనాథ్(రాజమహేంద్రవరం)"గాత్ర సంగీత కచేరి",3 న పురాణం విజయలక్ష్మి(రాజమహేంద్రవరం) "భక్త మార్కండేయ" హరికథ,4 ఉమా రామలింగేశ్వర వేద శాస్త్ర పరిషత్ 33 వ వార్షికోత్సవం(ప్రముఖ వేద పండితుల "వేద గోష్టి" (మధ్యాహ్నం రెండు గంటలకు)4,5 వ తేదీ 6 గంటలకు బ్రహ్మశ్రీ ప శర్లపాటి శ్రీనివాస బంగారు శర్మ "ఆధ్యాత్మిక ప్రవచనం",6 న బ్రహ్మశ్రీ మనోహర్ దాస్ ఆధ్యాత్మిక ప్రవచనం "నిత్య జీవితంలో భగవద్గీత–ఆచరణ"(6 గంటలకు),7 సాయింత్రం 5 గంటలకు విద్వాన్ సిహెచ్ శేషగిరి రావు సోదరుల "నాద స్వర వాద్య కచేరి",6 గంటలకు బ్రహ్మశ్రీ కోట వేంకట నరసింహం ఆధ్యాత్మిక ప్రవచనం "దేవి వైభవం",8 న కళా రత్న విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం "గాత్ర సంగీత కచేరి"చివరి రోజు 9 వ తేదీ 6 గంటలకు శాస్త్రీయ కూచిపూడి,భరత నాట్య నృత్య ప్రదర్శనలు నాట్యచార్య డాక్టర్ వసంత కిరణ్,శిష్య బృందం (బెంగళూరు)తో నిర్వహించడం జరుగుతుందని సమితి కార్యదర్శి కొవ్వూరి రఘునాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి,మారెళ్ళ శ్రీ కృష్ణ ఫణీంద్ర, కోశాధికారి నల్లమిల్లి మునీశ్వర రెడ్డి,కొవ్వూరి వెంకట రెడ్డి,పాలి ఆంజనేయులు,బివివి రమణ, కర్రి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, నల్లమిల్లి తాతా రెడ్డి, సత్తి రామారెడ్డి, కర్రి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, చీకట్ల కృష్ణమూర్తి,కర్రి అశోక చక్రవర్తి తదితరులు ఉన్నారు.

# పదేళ్లు ఊరి కోసం పని చేశా...

- గ్రామంలో ప్రతి సమస్యకి పరిష్కారం నాకు తెలుసు.
- పనోడిగా పని చేసే అధికారం లేక పని చేయలేకపోయాను.
- ఇప్పుడు సేవ చేసే అవకాశం మరియు అధికారం ఇవ్వండి.
- 24 గంటలు మీతోనే ఉంట.
- సంకెపల్లి కత్తెర గుర్తు అభ్యర్థి వెన్నెల ఎల్లయ్య.





**శంకర్ పల్లి డిసెంబర్ 11 కరపత్రం ప్రతినిధి**
మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో రెండో విడత ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతుంది సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నెల ఎల్లయ్య ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఎన్నికల సంఘం తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుకుంటున్నారు. గ్రామ కార్యదర్శిగా 10 సంవత్సరాలు పనిచేశాను అని గ్రామంలో చాలా సమస్యలు ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారానికి పై అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.... నా మీద ఒత్తిడి పెంచి నాతో కావాలనే కొంత మందిని ఇబ్బంది పెట్టించినా...నా గ్రామం అనే ఉద్దేశంతో చిన్న ఉద్యోగంలో ఉన్నా సరే నా వంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేసాను అని అన్నారు.అదే అధికారం మీరు నాకు ఇస్తే ఎవరికి తలవంచకుండా ఊరి సమస్యలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను అని, ఎల్లవేళలా గ్రామంలో ఉండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఆదివారం రోజు జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తు కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుకుంటున్నాను అని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో పార్టీ గెలుపు గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై నైసర్గిగా స్వరూప%శీ% మార్పుపై అయన కూకట్పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, , డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ లో శ్రీ కంచి బనారస్ సిల్క్స్ నూతన టెక్స్టైల్ షోరూం ప్రారంభం...



**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్లో శ్రీ కంచి బనారస్ సిల్క్స్ వారి నూతన టెక్స్టైల్ షాప్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రొప్రైటర్ రవికుమార్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నూతన బనారస్, సిల్క్ శారీలో సాంప్రదాయ పద్ధతిలో షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబ సభ్యులు ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం నిర్వహణలో కాలనీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కస్టమర్లకు ఉత్తమ నాణ్యత కలిగిన చీరలు, బట్టలు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని, వృద్ధి సాధించాలని సూచించారు.

# కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి వివేకానంద నగర్‌లోని మన హాస్పిటల్ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి రెండు లక్షల రూపాయలు విరాళంగా చెక్కును ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావుకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి శ్రీ రామకృష్ణ రెడ్డి చేసిన ఈ మానవతా సేవ ప్రశంసనీయం అన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ సేవాభావం మరింత మందికి ప్రేరణ కలిగించాలని ఆకాంక్షించారు. అలాగే రామకృష్ణ రెడ్డి కుటుంబంపై ఈశ్వరుని కృప ఎల్లప్పుడూ ఉండాలని రాజేశ్వరరావు ఆశీర్వదించారు.

# మూసాపేట్ ఇందిరా నగర్‌లో నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
సభాపతి పవన్ కుమార్ కరకములములచే అద్భుతమైన భక్తి వాతావరణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ మహోత్సవంలో నరసింహ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొనీ అయ్యప్ప స్వామి దివ్యదర్శనాన్ని గావించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మన సమాజంలో ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక చైతన్యంతో అయ్యప్ప స్వామి మలదరించడం ఎంతో పుణ్యకార్యమని, పవిత్ర అనుభూతినీ కలిగిస్తుందనీ తెలియజేస్తూ ఇలాంటి మహోత్సవాలు భక్తులను ఒక్క చోట చేర్చి ఆధ్యాత్మిక మార్గంలో నడిపే శక్తి కలిగివుంటాయని అన్నారు. ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ భక్తులకు ఆత్మీయ దైవానుభూతి కలగాలని కోరుకుంటున్నాను అంటూ తన సందేశాన్ని రాజేశ్వరరావు అయ్యప్ప స్వాములకు అందించారు.

# న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ పేదవారికి చేత అందించేందుకు ముందుంటుంది...




– పెద్ద గొల్ల నాగరాజు యాదవ్....

**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
ఐడియల్ కుకట్పల్లి చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధినేతలైన వెంకటస్వామి చిరంజీవి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామం సంగారెడ్డి జిల్లాకు చెందిన పెద్దగొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్ధి బోడ అనిల్ దౌర్జన్యం

–ప్రత్యర్థి బిజెపి మద్దతు దారుడి అనుచరుని పై కత్తి తో దాడి పోలీస్ లకు పిర్యాదు



**కరపత్రం ప్రతినిధి (వికారాబాద్, డిసెంబర్–10)**
అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ బరిలో దిగిన అభ్యర్థి ప్రత్యర్థి బిజెపి పార్టీ మద్దతు ద్వారా పోటీలో ఉన్న అభ్యర్థి మద్దతు దారుడిపై కత్తితో దాడి చేయించిన సంఘటన వికారాబాద్ జిల్లా
ధారూర్ మండలం, ధర్మపూర్ లో గురువారం చోటు చేసుకుంది. గ్రామంలో బిజెపి అభ్యర్తి సమ్మని కృష్ణ కి మద్దతుగా నిలిచిన బుడ్డ కృష్ణ (తండ్రి:పాపయ్య) పై కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బోడ అనిల్ అనుచరుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి కత్తితో దాడి చేసినాడని పోలీస్ లకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు. ఈ దాడిలో తీవ్రంగా రక్తం గాయ లైన కృష్ణను వైద్యం కోసం వికారాబాద్ కు తరలించారు.